# అటూ చీకటి - ఇటూ చీకటి

కేశిరాజు ఫణీప్రసాద్



సాయంత్రం ఆరు గంట లవుతోంది. హోట లులో నా గది ముందున్న బాల్కనీలో కూర్చుని ఆ సాయంకాలాన్ని ఎంత తొందరగా గడిపేద్దామా అని ఆలోచిస్తున్నాను!

ఆఫీసు పనిమీద హైదరాబాద్ వచ్చాను నేను. నిజానికి ఆ మధ్యాహ్నమే నేను వచ్చిన పని అయి పోయింది. కాని మర్నాడు పొద్దున వరకూ మా వూరికి డైరెక్టుగా వెళ్ళే రైలు లేదు!

రోడ్డు ఎంతో హడావుడి పడిపోతోంది! నడిచే మనుషులు, దూసుకుపోయే కార్లు, జనంతో కిటకిట లాడిపోతూ బరువుగా కదులుతున్న బస్సులు, పోటీలు పడుతూ ఒకరికంటే ముందు ఇంకొకరు వెళ్ళిపోవా లనుకుంటున్న సైకిళ్ళు, రిక్షాలూ! అందరికీ ఒకటే తొందర! ఆదీ తమ తమ గమ్యం చేరుకోవాలని. వాతావరణం ఎంతో గమ్మత్తుగానూ, చాలా సందడి గానూ కనిపిస్తూంది!

ఆఫీసుల నుండి ఇళ్ళ కెళ్ళి పోతున్న వాళ్ళు కొంత మందయితే, ఇంటినుండి అప్పుడే బయటపడి షికార్లు కొడుతూ సరదాపడే వాళ్ళు కొంత మంది. ఇలా ఎవరికి తగినట్టుగా వారు తమ తమ కాలక్షేపాన్ని వెతుక్కుంటూ ఒకటే తికమక పడిపోతున్నారు!

ప్రతి సంవత్సరం హైదరాబాద్‌కి ఏదో ఒక పని మీద వస్తూంటాను నేను! వచ్చినప్పుడల్లా ఇదే హోటలులో దిగటం అలవాటు నాకు! నేను వస్తు న్నట్టుగా ముందే తెలియజేస్తాను కనుక నా కోసం ఒక గది ముందుగానే రెడీగా ఉంచుతాడు ఈ హోటలు మేనేజరు! అంతేకాకుండా అతనితో నాకు కొద్దో, గొప్పో పరిచయం కూడా ఉంది!

బేరరుకోసం కాలింగ్ బెల్ నొక్కాను. "ఏమోయ్, వేడి వేడిగా కాఫీ తెచ్చి పెట్టగలవా?" అడిగాను నా ఎదురుగా ఉన్న బేరరుని, రిస్ట్ వాచీకేసి చూసు కుంటూ! "అలాగే, సార్" అని అతను వెళ్ళి పోతూంటే ఆపి, "అప్పట్టు వేడివేడిగా ఇంకా ఏమైనా ఉన్నాయా?" ఆవి ఆకలేస్తుంటే అడిగాను

అతను నా మాటకు బదులుగా ఒక్కసారి నా కేసి చూసి నవ్వాడు. కారణం అర్థం కాలేదు. "చీకటి పడిన తరవాత ఒంటికి వేడి కలిగించే వస్తువులు కూడా ఉన్నాయి, సార్. ఏం తెమ్మంటారు!" అతని చొరవకు ఆశ్చర్యపోతూ, అతని మాటలోని భావాన్ని అర్థం చేసుకున్నాను.

'మనుషుల తత్వాన్ని బట్టి ఈ నాగరికత తన రూపు రేఖలను దిద్దుకొంటోందా? లేకపోతే నాగరిక తను చూస్తూ మనిషి తన స్వభావాన్ని మార్చేసు కుంటున్నాడా?" అర్థంకాని సందేహం!

"వెళ్ళి వేడివేడి కాఫీ తెచ్చి పెట్టు." అతి మామూ లుగా చెప్పాను. అయినా అతను నా వైపు పరిశీలనగా చూస్తూ, "సార్, ఈ మధ్యనే మా హోటలులో నైట్ క్లబ్, కేబరే డాన్స్‌కూడా ఏర్పాటుచేశాం", వి ఉత్సాహంగా చెప్పాడు. "సార్, మీరు కూడా వెళ్ళి చూడండి, భలే బావుంటుంది." అనుకోని ప్రోత్సాహం ఒక విధంగా అతను చెప్పింది నిజమే! నైట్‌క్లబ్, కేబరే డాన్స్ మొదటి నుండీ ఈ హోటలులో లేవు, అంటే ఈ మధ్యనే ప్రవేశ పెట్టబడిన ఒక కొత్త ఆకర్షణ! ఇది నా మనసులో మెదిలే ఆలోచన! వెళ్ళి పోతున్న బేరర్ని చూస్తూ అప్రయత్నంగా నిట్టూర్చాను!

కాస్సేపటికి బేరర్ తీసుకొచ్చిన వేడి వేడి కాఫీ తాగుతూ, రోడ్డు మీద వాతావరణాన్ని చూస్తూ కూర్చున్నాను! బాగా చీకటి పడింది! రంగు రంగుల దీపాలతో నగరం వింత అందాన్ని సంతరించుకుంది!

రాత్రి తొమ్మిది గంటల తరవాత వేడి వేడి నీళ్ళతో స్నానం చేసి ఉన్న బట్టల్ని సవరించు కున్నాను. సుష్టుగా భోజనం చేసి పక్కమీద విశ్రాం తిగా పడుకున్నాను! ఏం తోచటం లేదు! మామూ లుగా ఇంటి దగ్గరయితే పన్నెండు గంటల వరకూ ఏదో ఒక పుస్తకం చదువుకోవటం నాకు బాగా అలవాటు! అదే అలవాటు ఇప్పుడు నన్ను నిద్ర రానివ్వకుండా ఇబ్బంది పెట్టేస్తూంది! పక్కమీద పడుకునే కాలక్షేపంకోసం ప్రయత్నంచేస్తూ మార్గం వెతుక్కుంటున్నాను! "సార్! మా హోటల్‌లో ఈ మధ్యనే నైట్ క్లబ్, కాబరే డాన్స్ ఏర్పాటు చేశాం. కెళ్ళి చూడండి, సార్. భలే బావుంటుంది" ఆ సాయంకాలం బేరర్ అన్న మాటలు నాకు జ్ఞాపకాని కొచ్చాయి!

'ప్రలోభాలు మనిషిని అతి తేలికగా లొంగదీసు కుంటాయి.' క్లబ్‌లోకి అడుగు పెడుతూంటే అంత రాత్మ కరుకుగా దెప్పి పొడిచింది.

అక్కడి వాతావరణం ఎంతో వేడిగా ఉంది! అయితేనేం, అక్కడి కొచ్చేవాళ్ళు తమ బాధ లను మరిచిపోయి, మనసు చల్లబరచుకోవటానికే వస్తుంటారు. నవ్వు తెప్పించే గమ్మత్తైన ఆలోచన. విభిన్నమైన మనస్తత్వాలతో వింత వింతగా ప్రవ ర్తించే సమాజంలోని మనుషులంతా ఏకమై ఒకే చోట చేరి, కలిసిమెలిసి కూర్చుని కబుర్లు చెప్పుకుం టున్నారు! ఐకమత్యానికి ప్రతిరూపాలేమో వీళ్ళు!

మూలగా ఒక సోఫాలో కూర్చుని అనుకోకుండా

